నిజాంసాగర్ ప్రాజెక్టులో యాసంగికి సరిపడా నీరు

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

నిజాంసాగర్, సెప్టెంబర్ 26: నిజాంసాగర్ ప్రాజెక్టులో యాసంగి పంటలకూ సరిపడా నీరు ఉన్నదని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టును ఆయన గురువారం సందర్శించారు. ప్రాజెక్టు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు నిండుకుండలా ఉన్నదని అన్నారు. రైతులకు యాసంగి పంటలకు కూడా సాగునీరు సరిపోతుందని, అధైర్య పడొద్దన్నారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు మల్లికార్జున్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రాజెక్టును పరిశీలిస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

నేడు నాగన్నబావి వద్ద పర్యాటక దినోత్సవ సంబురాలు

ఏర్పాట్లను పరిశీలించిన డీఆర్డీవో సురేందర్

లింగంపేట, సెప్టెంబర్ 26: లింగంపేటలోని నాగన్నబావి వద్ద శుక్రవారం పర్యాటక దినోత్సవ సంబురాలను నిర్వహించనున్నట్లు డీఆర్డీవో సురేందర్ తెలిపారు. నాగన్నబావిని ఆయన గురువారం పరిశీలించారు. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నాగన్న బావి వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని రామాలయం, నగరేశ్వర ఆలయం వద్ద ఉన్న గాలికి ఊగే ధ్వజ స్తంభం, జోగినాథ ఆలయాలను కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ సందర్శించనున్నట్లు తెలిపారు. తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన స్థానిక అధికారులకు సూచించారు. ఎంపీడీవో నరేశ్, ఏపీఎం చామంతి శ్రీనివాస్, ఏంపీవో మల్లారి, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

నాగన్నబావిని పరిశీలిస్తున్న డీఆర్డీవో సురేందర్

గుట్కా తరలిస్తున్న వాహనం పట్టివేత

బిచ్కుంద, సెప్టెంబర్ 26: బిచ్కుంద మీదుగా బీర్కూర్ వైపునకు గుట్కాతో వెళ్తున్న బొలెరో వాహనాన్ని పోలీసులు గురువారం పట్టుకున్నారు. వాహనాన్ని గోపన్‌పల్లి శివారులో తనిఖీ చేయగా.. అందులో నిషేధిత గుట్కా, జర్దా ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు. వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ విషయమై ఎస్సై మోహన్‌రెడ్డిని వివరణ కోరగా.. ఆయన సరైన సమాధానం ఇవ్వలేదు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బిచ్కుంద, సెప్టెంబర్ 26: మండల కేంద్రంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బిచ్కుందకు చెందిన లాల్సార్ గణేశ్(26) బైక్‌పై వెళ్తున్నాడు. అతడి బైక్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని బాన్సువాడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

జిల్లాస్థాయి విజేతలకు బహుమతుల ప్రదానం

కామారెడ్డి, సెప్టెంబర్ 26 : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి రోల్ ప్లే పోటీలను గురువారం నిర్వహించారు. ఈ పోటీల్లో దేవునిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రథమ బహుమతి, అడ్లూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ బహుమతి, నిజాంసాగర్ మోడల్ స్కూల్ తృతీయ బహుమతిని గెలుచుకున్నారు. బహుమతలను ప్రధానోపాధ్యాయుడు, కాంప్లెక్స్ నోడల్ అధికారి గంగాకిషన్ అందజేశారు. విజేతలను డీఈవో రాజు, అకడమిక్ మానిటరింగ్ అధికారి వేణుగోపాల్‌లు అభినందించారు. న్యాయ నిర్ణేతలుగా సునీత, విష్ణువర్ధన్, శ్రీనివాస్ వ్యవహరించారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

కామారెడ్డి, సెప్టెంబర్ 26 : సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డీఈవో రాజుకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు, మరి ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు సమస్యలను పరిష్కరించాలని అన్నారు.
విద్యార్థులకు తగ్గట్టుగా ఉపాధ్యాయులకు కేటాయించాలని కోరారు. ప్రతి పాఠశాలలో పీఈటీని నియమించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని కోరారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సామిశెట్టి రాములు, కో కన్వీనర్ స్వామి, అయ్యల సంతోష్ పటేల్, అనిల్, రాజేందర్, శ్రీధర్‌గౌడ్, అంజన్ ప్రసాద్, శ్రీనివాస్, అశోక్, వంశీ, దామోదర్, పద్మ, సురేశ్, ప్రమీల, రాజశ్రీ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భర్త హత్య కేసులో భార్యకు జీవిత ఖైదు

రూ.రెండువేల జరిమానా

కామారెడ్డి, సెప్టెంబర్ 26 : హత్య చేసిన కేసులో నిందితురాలికి జీవిత ఖైదు తోపాటు రూ.రెండు వేల జరిమానా విధించినట్లు ఎస్పీ సింధూశర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దకొడప్‌గల్ మండలం కాస్లాపూర్ గ్రామానికి చెందిన తడ్కంటి సాయిలు తరుచూ భార్య అంజవ్వతో గొడవ పడేవాడు. అంజవ్వ.. సాయిలు తమ్ముడికి 2022 జూన్ 10వ తేదీ రాత్రి సుమారు 11.30 గంటలకు ఫోన్ చేసి డబ్బుల విషయంలో మళ్లీ గొడవ పడుతున్నాడని తెలిపింది. సాయిలు తమ్ముడు ఉదయం వచ్చి మాట్లాడతానని చెప్పాడు. మరుసటి రోజు ఉదయం ఆరున్నర గంటలకు ఇంటికి వెళ్లి చూసేసరికి సాయిలు ఇంటి బయట షెడ్‌లో మృతిచెంది ఉన్నాడు. తన అన్నను గొంతు నులిమి హత్య చేసినట్లు మృతుడి తమ్ముడు గంగారాం పెద్దకొడప్‌గల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశఋూడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. గ్రామంలో విచారించి అంజవ్వను నేరస్తురాలిగా గుర్తించి అరెస్టు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించి కేసు రుజువు కావడంతో జిల్లా న్యాయమూర్తి డాక్టర్ సీహెచ్.వీవీఆర్ వరప్రసాద్ నిందితురాలికి జీవిత ఖైదు తోపాటు రూ.రెండు వేల జరిమానా విధిస్తూ గురువారం తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ పేర్కొన్నారు. పోలీసుల తరపున వాదనలు వినిపించిన పీపీ రాజగోపాల్‌గౌడ్, ఈ కేసును సరైన పద్ధతిలో విచారించిన అప్పటి బిచ్కుంద సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేశ్ కుమార్, మహేందర్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ మురళి, సీడీవో మురళీకృష్ణ, రవిని ఎస్పీ అభినందించారు.

పాడె మోసిన షిండే

బిచ్కుంద తాజా మాజీ ఎంపీపీ అశోక్‌పటేల్ గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. ఆయన అంత్యక్రియలను స్వగ్రామం రాజుల్లాలో నిర్వహించారు. బాధిత కుటుంబాన్ని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే పరామర్శించారు. అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోశారు.

- బిచ్కుంద, సెప్టెంబర్ 26

సీఎంఆర్ సరఫరా చేయని వారిపై చర్యలు తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, సెప్టెంబర్ 26: నిర్ణీత గడువులోగా సీఎంఆర్ సరఫరా చేయని వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఆదేశించారు. కలెక్టర్ చాంబర్‌లో పౌర సరఫరాల అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఈనెల 30వ తేదీలోగా సరఫరా చేయని పక్షంలో అపరాధ రుసుము విధించడంతోపాటు వచ్చే వానకాలంలో ధాన్యం కేటాయింపులు ఉండవని తెలిపారు. 2021-22, 2022-23 వానకాలంలో డిఫాల్ట్ అయిన మిల్లులపై క్రిమినల్ చర్యలు, రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి నరసింహారావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

మెమోను ఉపసంహరించుకోవాలి

బాన్సువాడ, సెప్టెంబర్ 26 : ఈ నెల 23న బాన్సువాడ సబ్ కలెక్టర్ రిఫరెన్స్‌తో జుక్కల్ తహసీల్దార్, జుక్కల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్‌కు జారీ చేసిన మెమోను తక్షణమే ఉపసంహరించుకోవాలని టీజీజీడీఏ నిజామాబాద్ ప్రెసిడెంట్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య శాఖలో ఇతర శాఖలపై పెత్తనాన్ని సహించబోమని హెచ్చరించారు. ఒక ఆర్డీవో పైస్థాయి కేడర్ అధికారికి, తహసీల్దార్ కేడర్ అధికారి మెమో ఇవ్వడమేంటని ప్రశ్నించారు. ఇది ఇలాగే కొనసాగితే శాఖల మధ్య సమన్వయ లోపంతో సామాన్య ప్రజలకు ఇబ్బందిగా మారుతుందని తెలిపారు. తక్షణమే మెమోను ఉపసంహరించుకోకుంటే సంఘంలో చర్చించి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

షీ టీంపై విద్యార్థినులకు అవగాహన

రాజంపేట్, సెప్టెంబర్ 26 : మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల వసతి గృహంలో షీంటీం ఏఎస్సై సుభాషిణి గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆడ పిల్లలు ఎలాంటి ఆపద సమయంలోనైనా షీ టీంకు కాల్ చేయాలన్నారు. టీ సేఫ్ యాప్ వాడకం గురించి వివరించారు. ప్రభాకర్, శేషాద్రి, ఎస్వో శ్రీవాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

మాచారెడ్డి, సెప్టెంబర్ 26 : పాల్వంచకు నాందెడి రమేశ్ ఇల్లు రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు షార్ట్‌సర్క్యూట్‌తో కాలిపోయింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ బాధిత కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. గురువారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కూచిని శేఖర్ బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో తోట నర్సింహులు, మ్యాదరి రాజేందర్, ప్రశాంత్, ఎల్లయ్య, నాగరాజు, శ్రీనివాస్‌గౌడ్, శంకర్‌బాబు, నవీన్, కల్యాణ్, స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జీవితం విరక్తితో ఉపాధ్యాయురాలి ఆత్మహత్య

బాన్సువాడ రూరల్, సెప్టెంబర్ 26 : బాన్సువాడ మండలం కొత్తాబాది గ్రామ పంచాయతీ పరిధిలోని సంతోష్‌నగర్ తండాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ప్రమీల(40) జీవితంపై విరక్తితో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. సంతోష్‌నగర్‌కు చెందిన ప్రమీల కొత్తాబాది ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నదన్నారు. మానసికంగా కృంగిపోయి జీవితంపై విరక్తిచెంది ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని వారు తెలిపారు. ఘటనా స్థలానికి సీఐ అశోక్ చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

బాధ్యతల స్వీకరణ

నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 26: నాగిరెడ్డిపేట ఎంఈవోగా సందిటి భాస్కర్ రెడ్డి గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఆయన బొల్లారం జడ్పీహెచ్ఎస్ హెచ్ఎంగా పనిచేస్తున్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X@SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

టెండర్ ప్రకటన నెం.59 to 61 _DRM_W_HYB తేది: 24-09-2024 PUB/0949/24

దిగువ తెలిపిన పనుల కొరకు డివిజినల్ రైల్వే మేనేజర్/పనులు, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున 18-10-2024న 15.00 గం.ల వరకు ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.1, టెండర్ నెం.: 59_DRM_W_ HYB, **పని పేరు:** 2 సంవత్సరాల (2024-26) కాలానికి ADEN/E-I/HYB & ADEN/E-II/ HBY అధికార పరిధిలో గ్రౌండ్ లెవల్ స్టోరేజ్ ట్యాంక్స్/ఓవర్‌హెడ్ ట్యాంక్స్/రూఫ్ ట్యాంక్స్ కలానుగత క్లీనింగ్. **సుమారు విలువ:** రూ. 1,48,67,983, **బయానా:** రూ.2,24,300.

క్ర.సం.2, టెండర్ నెం.:60_DRM_W_ HYB, **పని పేరు:** SC-DHNE సెక్షన్: దూపాడు (DUU)-ట్రెయిన్ ఆపరేషన్స్ సులభతరం చేయుటకు మరియు గూడ్స్ ట్రాఫిక్ డీల్ చేయుటకు రెండు అదనపు లూప్ లైన్స్. **సుమారు విలువ:** రూ.99,40,881, **బయానా:** రూ.1,98,800.

క్ర.సం.3, టెండర్ నెం.: 61_DRM_W_ HYB, **పని పేరు:** SC-MUE సెక్షన్:1) SSE/ P.W/ MED సెక్షన్ పరిధిలో సెస్ రిపేర్. (2024-25 షార్ట్‌లిస్ట్ చేయబడిన సెస్ రిపేర్ వర్క్-86400Cum పార్ట్). **సుమారు విలువ:**రూ.1,12,10,561, **బయానా:** రూ.2,06,100.

డివిజనల్ రైల్వే మేనేజర్, వర్క్స్‌హైదరాబాద్

నెం. NW/148/WIII/Tender Notice/ 2024-25, తేది: 25-09-2024 PUB/0950/24

టెండర్ వివరాలు **www.ireps.gov.in**లో ఇంతకు ముందే అప్‌లోడ్ చేయబడినవి.

క్ర.సం.1. టెండర్ నెం.T-202425-3-056, **అథారిటీ:** కో-ఆర్డ్, టెండర్ విలువ: రూ. 10534900.49, **బయానా:** రూ.202700.00, **పూర్తి చేయు కాలం:** పన్నెండు నెలలు, **పని వివరణ:** పని పేరు- PAU- పూర్ణ స్టేషన్ వద్ద జంక్షన్ టైప్ అరేంజిమెంట్స్ మరియు PAU-AK లైన్‌కు సంబంధించి ఫేవరబుల్ క్రాస్‌ఓవర్ నిమిత్తం ప్రతిపాదన (అనగా UP & DN మెయిన్ లైన్ కామన్ లైన్‌గా). **టెండర్ ఫారం ధర:** రూ.0/-.

క్ర.సం.1. టెండర్ నెం.T-202425-3-056 ఇదే తరహా పనులు (50 లక్షల కంటే ఎక్కువ వ్యయం కొరకు): ఏదేని రైల్వే ట్రాక్ పనులు ట్రాక్ మెయింటెనెన్స్ పని మినహా.

పైన తెలిపిన టెండర్ 16-10-2024న 16.00 గం.కు ముగించబడును.

DEN/Co-ord/NED

NW/148/WIII/Tender Notice/GS/ 2024-25, తేది: 17-09-2024 PUB/0951/24

దిగువ తెలిపిన పని కొరకు ఓపెన్ టెండర్ మరియు టెండర్ వివరాలు **www.ireps.gov.in**లో ఇంతకు ముందే అప్‌లోడ్ చేయబడినవి.

క్ర.సం.1. టెండర్ నెం.T-202425-GS-02, **అథారిటీ:** Dy.CE/GS/NED, **ప్రకటిత టెండర్ విలువ:**రూ.13,13,02,939.30, **బయానా:** రూ. 8,06,500, **పూర్తిచేయు కాలం:** పన్నెండు నెలలు, **పని వివరణ:** SCR గతిశక్తి: **నాందెడ్ డివిజన్:** J-AWB సెక్షన్‌లో బద్నాపూర్- కర్మాడ్ స్టేషన్స్ (కి.మీ 19.47) మధ్య గేవ్‌రాయ్ వద్ద స్టాండర్డ్ లేఅవుట్ (రెండు లూప్‌లైన్స్) యొక్క కొత్త క్రాసింగ్ స్టేషన్. **టెండర్ ఫారం ధర:** రూ.0/-.

క్ర.సం.1. టెండర్ నెం.T-202425-GS-02, ఇదే తరహా పనులు (50 లక్షల కంటే ఎక్కువ వ్యయం కొరకు): ఏదేని బ్రిడ్జ్ మరియు ఫౌండేషన్‌లో మట్టిపని అమలు యొక్క ఏదేని సివిల్ ఇంజినీరింగ్ పనులు.

పైన తెలిపిన టెండర్ 18-10-2024న 15.00 గం.కు ముగించబడును.

Dy. చీఫ్ ఇంజినీర్/GS/నాందెడ్

A1219

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

సహకార డెయిరీలకు సమాధి!

- హైదరాబాద్ పాలమార్కెట్‌పై ఆధిపత్యానికి హెరిటేజ్ యత్నం
- సర్కారు ప్రోత్సాహంతో ప్రాంతేతరుల పెట్టుబడులు
- శ్వేత విప్లవానికి బాటలు వేసిన కేసీఆర్ ప్రభుత్వం
- స్వరాష్ట్ర రైతుల పుట్టిముంచుతున్న రేవంత్ సర్కారు
- ఒక్కో లీటర్‌పై రూ.4 నుంచి రూ.7 వ్యత్యాసం
- అదే ధరకు సేకరిస్తే రాష్ట్ర పాడి రైతుకు తీవ్రనష్టం

ఈ నెల 23న ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో రోడ్డుపై పాలను పారపోసి నిరసన తెలుపుతున్న పాడి రైతులు

కరీంనగర్, సెప్టెంబర్ 26 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : పాడి రైతు మెడపై ప్రాంతేతరుల కత్తి వేలాడుతున్నది. స్వరాష్ట్రంలో శ్వేత విప్లవానికి కేసీఆర్ ప్రభుత్వం బాటలు వేస్తే.. కాంగ్రెస్ సర్కారు కుట్రల కారణంగా విజయ డెయిరీతోపాటు మిగిలిన కో ఆపరేటివ్ డెయిరీల మనుగడ కూడా ప్రమాదంలో పడే అవకాశం కనిపిస్తున్నది. ఏపీ సీఎం చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ సంస్థ రాష్ట్రంలో రూ.200 కోట్లకుపైగా పెట్టుబడితో శామీర్‌పేటలో డెయిరీతోపాటు ఐస్‌క్రీం తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయబోతున్నట్టు తెలుస్తున్నది. దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంపూర్ణంగా సహకరిస్తున్నట్టు సమాచారం. రాష్ట్రంలో పాలవిక్రయాల అతి పెద్ద మార్కెట్ హైదరాబాద్. ఇక్కడ రోజుకు 20 లక్షల నుంచి 22 లక్షల లీటర్లకుపైగా డిమాండ్ ఉంది. ఈ డిమాండ్‌కు అనుగుణంగా మార్కెట్‌ను అందిపుచ్చుకోవడంలో విజయ డెయిరీ లాంటివి కాస్త వెనుకబడగా..ఇపుడు ఆ మార్కెట్‌ను ప్రాంతేతర డెయిరీలు ఆక్రమిస్తున్నాయి. హెరిటేజ్, జెర్సీ, అమూల్, నందిని వంటి డెయిరీలు.. స్థానిక డెయిరీలకు మించి మార్కెట్‌లో విక్రయాలు చేస్తున్నాయి. ఒక్క హెరిటేజ్ వాళ్లే రోజుకు హైదరాబాద్‌లో 5 లక్షల లీటర్లకు పైగా పాల విక్రయాలు చేస్తున్నట్టు సదరు రంగంలోని నిపుణులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఈ సంస్థ పెట్టుబడులు పెట్టి హైదరాబాద్ మార్కెట్ మొత్తం శాసిస్తే రాష్ట్రంలోని విజయ డెయిరీతోపాటు కోఆపరేటివ్ డెయిరీలైన కరీంనగర్, ముల్కనూరు వంటి వాటి భవిష్యత్‌పై నీలినీడలు కమ్ముకునే ప్రమాదమున్నది.

రైతుల ఆదాయంపై దెబ్బ?

నిజానికి పాడి పరిశ్రమను ఆహ్వానించడం ఎవరూ తప్పుపట్టరు. కానీ సదరు పరిశ్రమతో రాష్ట్రంలోని పాడిరైతులకు వచ్చే ప్రమాదాలను పట్టించుకోకుండా రేవంత్ సర్కారు ముందు కెళ్తున్న తీరుపై విమర్శలొస్తున్నాయి. ఇప్పటికే హెరిటేజ్‌లాంటి సంస్థల దాటికి విజయ డెయిరీ కుదేలవుతుండగా.. ఇపుడు ఇతర కో-ఆపరేటివ్ డెయిరీలకూ ముప్పు పొంచిఉన్నది. దీనికి కారణం తెలంగాణతో పోలిస్తే ఆంధ్రాలో రైతులకు ఇచ్చే ఒక లీటర పాల ధరలో రూ.4 నుంచి రూ.7 వరకు వ్యత్యాసం ఉండడమే. ప్రస్తుతం 3 శాతం ఫ్యాట్ ఉన్న పాలను కరీంనగర్ డెయిరీ లీటర్‌కు రూ. 35.65కు కొనుగోలు చేస్తుండగా.. ఏపీలోని చిత్తూరులో రూ.31.50కు కొనుగోలు చేస్తున్నారు. 3.5 శాతం ఫ్యాట్ ఉన్న లీటర్‌పాలను చిత్తూరులో రూ.33కు కొనుగోలు చేస్తుండగా, కరీంనగర్ డెయిరీ రూ.40.25కు కొనుగోలు చేస్తున్నది. అంటే ఒక్కో లీటర్‌పై రూ.4 నుంచి రూ.7 వరకు తేడా ఉన్నది. అక్కడ తక్కువ ధరకు కొనుగోలు చేసి.. రాష్ట్రంలోని డెయిరీల మార్కెట్‌ను దెబ్బతీసేందుకు సరికొత్త స్కీమ్ పెట్టి లేదా.. ధర తగ్గించి సదరు కంపెనీలు పాలు అమ్మే పరిస్థితులు కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌లో ఇప్పటికే పలు పాల కంపెనీలు ఈ తరహా మార్కెటింగ్‌కు పాల్పడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రాంతేతర డెయిరీల పోటీని తట్టుకోవాలంటే రాష్ట్రంలోని కోఆపరేటివ్ డెయిరీలైన కరీంనగర్, ముల్కనూరు డెయిరీలు కూడా రైతుకు ఇచ్చే పాలసేకరణ ధరను తగ్గించాల్సి ఉంటుంది. పాల ధర తగ్గించకపోతే మార్కెట్ విక్రయాల్లో ఈ డెయిరీలు వెనుకబడిపోయే ప్రమాదమున్నది. తద్వారా డెయిరీలే మూతపడే ప్రమాదమున్నది. అదే జరిగితే కరీంనగర్, మూల్కనూరు డెయిరీ పరిధిలోనే దాదాపు 3 లక్షలకు పైగా పాడి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదమున్నది. ప్రాంతేతర డెయిరీల మార్కెట్‌కు దీటుగా పాలసేకరణ ధరలు తగ్గిస్తే రైతులకు గిట్టుబాటు కావన్నది నిపుణుల అభిప్రాయం. ఆంధ్రాలోని పాడిరైతులకు వచ్చే ఖర్చుతో పొల్చితే.. తెలంగాణలో వాతావారణం, ఇతర మార్పుల నేపథ్యంలో 25 శాతానికిపైగా అదనపు ఖర్చు వస్తుందని పాడిపరిశ్రమ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇక్కడి రైతాంగానికి సరిపడా రేటు గిట్టుబాటు అయ్యేందుకు కావాల్సిన చర్యలపై ప్రభుత్వం దృష్టిపెటాలన్న అభిప్రాయాలు వ్యక్తవుతున్నాయి.

సగం చేపపిల్లలకు సర్కారు కోత

- తొలుత 85 కోట్ల పిల్లల పంపిణీకి ఏర్పాట్లు
- టెండర్ల సమయానికి 40కోట్లకే పరిమితి
- కాంగ్రెస్ ప్రభుత్వం నిధులవ్వకనే ఈ దుస్థితి
- నాలుగుసార్లు టెండర్లు పిలిచినా స్పందన కరువు
- బకాయిలపై ప్రశ్నించిన రైతులకు బెదిరింపులు

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (నమస్తే తెలంగాణ): ఉచిత చేపపిల్లల పంపిణీలో ప్రభుత్వం కోత పెట్టింది. సగానికి సగం కోత పెట్టిన ప్రభుత్వం 50శాతం చేపపిల్లల్ని మాత్రమే పంపిణీ చేయాలని నిర్ణయించింది. తొలుత 85 కోట్ల చేపపిల్లల పంపిణీకి ప్రణాళికలు రూపొందించిన మత్స్యశాఖ.. టెండర్ల సమయానికి 40 కోట్లకే పరిమితం చేసింది. చేపపిల్లల పంపిణీలో కోతకు ప్రభుత్వం తగినన్ని నిధులు ఇవ్వకపోవడమే కారణమని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న నిధులతో 40కోట్లు పంపిణీ చేస్తామని, ప్రభుత్వం నిధులిస్తే మిగిలిన సగం పంపిణీ చేస్తామని స్పష్టం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతియేట 80 కోట్ల చేపల పిల్లల్ని, మరో 10 కోట్ల రొయ్య పిల్లల్ని పంపిణీ చేసేంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదే చేపపిల్లల పంపిణీకి కోత పెట్టడంపై మత్స్యకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నాలుగుసార్లు టెండర్లు పిలిచినా...

ఈ ఏడాది చేపపిల్లల పంపిణీకి మత్స్యశాఖ ఆపసోపాలుపడుతున్నది. జూలై 9నుంచి నేటి వరకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతూనే ఉన్నది. రెండున్నర నెలల్లో నాలుగుసార్లు టెండర్లు పిలిచినా పంపిణీదారుల నుంచి స్పందన కరువైంది. గతేడాది బకాయిలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ఇవ్వకపోవడంతో పంపిణీదారులు ముందుకు రావడం లేదు. పాత బకాయిలు ఇస్తేనే టెండర్లలో పాల్గొంటామని పంపిణీదారులు చెబుతున్నారు. తొలుత పిలిచిన టెండర్‌లో ఒకే ఒక దరఖాస్తురాగా, రెండోసారికి 4దరఖాస్తులు వచ్చాయి. మూడోసారి 27వరకు దరఖాస్తులు వచ్చినట్టుగా తెలిసింది. ఇందులో కొంతమందికి వెరిఫికేషన్‌లో చేపల చెరువులు లేకపోవడంతో వారిని తిరస్కరించారు. ఇప్పుడు 19 జిల్లాలకు దరఖాస్తులు ఓకే కాగా 12 జిల్లాలకు మళ్లీ దరఖాస్తులు పిలిచారు. వీటి ప్రక్రియ ఎప్పుడు పూర్తవుతుందో కూడా తెలియని పరిస్థితి నెలకొన్నది.

బ్లాక్‌లిస్టులో పెడుతాం

చేపల పంపిణీ రైతులపై మత్స్యశాఖలోని అధికారులు బెదిరింపులకు దిగుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాత పంపిణీదారు రైతులను పిలిపించిన అధికారులు.. వారం పది రోజుల్లో బకాయిలు ఇప్పిస్తామని హామీ ఇచ్చి టెండర్లలో పాల్గొనాల్సిందిగా కోరినట్టు ఓ పంపిణీదారు తెలిపారు. అధికారుల హామీతో టెండర్లలో పాల్గొన్నామని, పదిహేను రోజులు గడిచినా బకాయిల ఊసెత్తడంలేదని తెలిపారు. దీనిపై అధికారులను ఆరా తీస్తే.. బకాయిలు ఇచ్చే పరిస్థితిలేదని, టెండర్‌లో ఎంపికైన వాళ్లు అగ్రిమెంట్ చేసుకోవాలని ఆదేశించినట్టుగా తెలిసింది. రైతులు అగ్రిమెంట్‌కు నిరాకరించగా 'మీ బకాయిలు ఎలా వస్తాయో చూస్తాం. మీ డిపాజిట్ డబ్బులను బ్లాక్ చేస్తాం. మళ్లీ టెండర్లలో పాల్గొనకుండా బ్లాక్‌లిస్టులో పెడతాం' అంటూ బెదిరించినట్టుగా ఓ పంపిణీదారు ఆవేదనను వ్యక్తం చేశారు.

పంపిణీ ఇంకెప్పుడు ?

ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభంకావాల్సిన చేపల పంపిణీ ప్రక్రియ సెప్టెంబర్ పూర్తవుతున్నా టెండర్ దశలోనే ఉంది. పంపిణీ ఆలస్యమవుతుండడంతో ఏప్రిల్ వరకు చెరవులు, కుంటల్లో నీళ్లు తగ్గి చేపలు ఆశించిన స్థాయిలో పెరుగవని మత్స్యకారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. నాలుగైదేండ్లుగా పుష్కలమైన చేపలను విక్రయించి ఆర్థికంగా భరోసా దక్కిందని, ఇప్పుడు పంపిణీ ఆలస్యం అవుతుండడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా 50శాతం పంపిణీ నిర్ణయాన్ని విరమించుకొని 100శాతం పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

యువతిపై ప్రేమోన్మాది దాడి

సాయికుమార్ (